# 'అడవి దాగిన వెన్నెల'

ఆచంట శారదాదేవి



కామయ్య మొదటిభార్య కూతురు తపతి. ఆ పిల్లకు మూడేళ్ళ వయస్సప్పుడు తల్లి పోయింది. తపతికి తల్లిపోలికలేవీ గుర్తులేవు. పెద్దయినతరువాత తల్లి ఎలా ఉండేదో ఊహించుకోవాలని తపనపడేది. పల్లెటూళ్ళో పాతకాలపు బ్రతుకులో ఆమె ఎన్నడూ ఫొటోకూడా తీయించుకుని ఎరగదేమో! ఎక్కడా ఆమె బొమ్మకూడా కనిపించేదికాదు. తల్లి ఎప్పుడూ నీలంచీర కట్టుకుని ఉండేదికాబోలు! పాపం ఆమెకది ఒక్కటే చీరేమో! పసితనం గుర్తుకు తెచ్చుకున్నప్పుడల్లా తపతికి ఆ నీలంచీరే అటూఇటూ కదులుతున్నట్లు దగ్గరగా వచ్చినట్లు కనిపించేది. అదే ఆమెకు తల్లి చిహ్నంగా మనసులో మిగిలింది.

మొదటిభార్య పోయాక కామయ్య కొన్నాళ్ళు ఒంటరిగా అవస్థపడ్డాడు. తరువాత మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. ఒంటరిగా పసిపిల్లను ఇట్లా చూసుకోటం అతనికి సాధ్యంకాలేదు. రెండవ భార్య లతాంగికి ఎవరూ లేరు. ఒక్క తమ్ముడు తప్ప. అతనూ రోగిష్టి. పెళ్ళవగానే అతనూ కామయ్య ఇంట్లోనే చేరాడు. లతాంగి ఇల్లు జాగ్రతగానే చూసేది. ఆమె తమ్ముడు శరభయ్య పొలం పనిలో సాయంచేస్తూ ఉండేవాడు. చిన్నప్పుడు తపతి లతాంగి దగ్గర మాలిమి కాలేదు. అవిడెవరో కొత్తమనిషి ఎందుకు వచ్చిందో ఎప్పుడు పోతుందో'నని భయం భయంగా దూర దూరంగా ఉంది. లతాంగికి ఆ పిల్లను మాలిమి చేసుకోవాలనిపించలేదు. చిన్న చిన్న పనులు చెపుతో. కళ్ళతోనే కటువుగా ఉంటూ దూరంగా ఉంచేది. కామయ్య ఇంట్లో అడుగుపెట్టగానే ఆమెకు ఇదంతా నాది, నేనే అధిపతిని అనే భావం నాటుకుంది. ఆమె స్వభావంలో మృదుత్వం లేదు. చిన్నప్పుడు ఆధారంలేక అవస్థపడ్డది. అందుకు కారణం ఎవరూకాకపోయినా ఆమెకు అందరిమీద కసి ఏర్పడ్డది. అందరిని కటువుగానే చూచేది.

తపతికి తొమ్మిదేండ్లు వచ్చేసరికి లతాంగి అన్నిపనులూ ఆమెకే ఒప్పగించింది. తాను ఒంటినిండా నగలతో ఒళ్లుకాస్త బలిసి ఒంటిపీట వదలకుండా కూర్చుంది. అప్పుడామెకొక ఆలోచన వచ్చింది. తపతిని శరభయ్యకిచ్చి పెళ్ళిచేస్తే ఇద్దరూ తనదగ్గరే ఉంటారు. తపతి ఇంటిచాకిరీ చేస్తూవుంటుంది. తమ్ముడు ఒక ఇంటివాడవుతాడు. సవతికూతురు భారంతీరుతుంది. ఆలోచన రాగానే కామయ్యకు చెప్పింది. లతాంగిమాట ఏదీ అవును, కాదు అనేశక్తి కామయ్యకు లేదు. మొదటిభార్య చచ్చినమర్నాడే అతనుజీవచ్ఛవంగా మారాడు. లతాంగిఅంటే అతనికి భయం.

తపతిపెళ్ళి క్లుప్తంగా బొమ్మలపెండ్లిలా జరిగింది. ఆమెకు జీవితంలో మార్పుఏమీ తెలియలేదు. మెళ్ళోపసుపుతాడుతప్ప. శరభయ్య మునపటికన్నా ముద్దుగాచూస్తున్నాడు. అధికారం చలాయిస్తున్నాడు. అంతేకాదు. కాని ఏడాది తిరగలేదు. రెండురోజులు జ్వరంతగిలి శరభయ్య పోయాడు. లతాంగి గొల్లుమంది. తపతి దురదృష్టవంతురాలు అనుకుంది. తపతికి ఏమైంది తెలుసుకునే వయస్సు లేదు. శరభయ్యమీద ఆమెకు విపరీతమైన ప్రేమలేదు. ద్వేషమూ లేదు. అందరితోపాటు అతనూ ఇంట్లో ఒక వ్యక్తి. అతను పోయాడు. ఎందుకోనేమో తెలియదు. అందరూ ఆమెనుచూచి ఏడ్చినా ఆమెకు ఏడ్పురాలేదు. బిత్తరపోయిచూస్తూ ఊరుకుంది. సాయంత్రమెప్పుడో అంతా సర్దుమణిగాక ఆమెకు ఒక ఆలోచన వచ్చింది. ఇంక పక్కింటి వనజ, లీలలాగా తను చక్కగా తలదువ్వుకోటానికి, బొట్టుపెట్టుకోటానికి పువ్వులు పెట్టుకోటానికి వీలుండదు. అది తప్పుఅవుతుంది ఆ ఆలోచన రాగానే ఆమెకు దుఃఖం ముంచుకు వచ్చింది. ఒంటరిగా భోరుమని ఏడ్చింది. కాస్సేపటికి నిద్రపోయింది. మర్నాడు పొద్దున మళ్ళా తేరుకుంది. రాత్రిపడ్డబాధ మరచిపోయింది. క్రమంగా చింపిరితలతో విరక్తంగా తిరగడం నేర్చుకుంది. యంత్రంలా ఇంటిపనులు చేస్తూ బ్రతకడం నేర్చుకుంది.

వయస్సు వచ్చింతరువాత తపతినిచూస్తే కామయ్య గుండె తరుక్కుపోయింది. ఇంటిపనులతో నలిగిపోతూన్నా, మాసిన బట్టలతోనే మసలుతున్నా, తపతిలో ఏదో అందం వెన్నెలలా వెల్లివిరుస్తోంది. ఆమెలో ఏదో కాంతి తొణికిసలాడుతోంది. అప్పుడు ఆ పిల్లకు తానేదో అన్యాయం చేశానన్న బాధ కామయ్యకు గుండెల్లో మాటిమాటికి శూలంలా గుచ్చుకునేది. మొదటిభార్య పోయినప్పటినుంచి ఆ పిల్లకు అన్నివిధాలా అన్యాయంచేశాడు. పూర్తిగా లతాంగికి బానిసయి కన్నకూతురి ఆలనా పాలనా ఏమీ చూచుకోలేదు. రోగిష్టి అని తెలిసికూడా భార్యా


మాట కాదనలేక దావమరదికిచ్చి పెళ్ళి చేశాడు. తనకిప్పుడు వయసు మళ్ళింది. ఆ పిల్ల బతుకు ఏం కావాలి! ఆ పిల్లకు ఇప్పుడు తానేం చెయ్యగలడు! ఈ ఆలోచనతో అతనికి రాత్రింపగళ్లు నిద్రపట్టలేదు ఆ పిల్లకు మళ్ళా పెళ్ళిచేసి అన్నివిధాల ఆదుకునే అత్తవారింటికి పంపుతేనేకాని తనకు మనశ్శాంతి ఉండదు. ఉన్న ఊళ్లో అది కుదరదు నలుగురిఎదటా తలఎత్తుకు తిరగలేడు. పైగ లతాంగి కంఠంలో ప్రాణం ఉండగా అది సాగనివ్వదు. తనూ, తపతీ ఆమెకు అన్నివిధాలా బానిసలన్న సంగతి ఇప్పుడిప్పుడే తెలుస్తోంది కామయ్య ఎవ్వరికి చెప్పకుండా ఒకరోజు ప్రయాణం పెట్టాడు. పశమట పల్లెలో ఏదో దేవుణ్ణి చూడాలి మొక్కుబడిఉంది, తపతిని తీసుకుపోవాలి అన్నాడు. లతాంగి తెల్లపోయి ప్రశ్నలు వేసేలోపలే కూతుర్ని తీసుకుని మూటాముల్లెతో ఇంట్లోవించి బయటపడ్డాడు. చీకట్లో అతను ఊరుదాటివెళ్ళింది ఎవరూ చూడలేదు.

పశమట పల్లెలో శాస్త్రుల్లు కామయ్యకు ఎప్పుడో పరిచయం. అతని ఇంట్లోనే కూతురుతోసహా దిగాడు. తాను వచ్చిన పనిచెప్పాడు. శాస్త్రుల్లు వెంటనే భారం తనమీద వేసుకున్నాడు. ఆ ఊళ్ళోనే ఒక సంబంధం చెప్పాడు. రామలక్ష్మి కొడుకు. అనంతం.

రామలక్ష్మి ఇల్లు ఊరికి దూరం. చిన్న పాకలాంటి ఇలు. అది పట్నానికిపోయ్యే బాటకు పక్కన ఉంది. ముందువేపు ఎప్పుడైనా బస్సు. మనుష్యులు పోతుంటారు. రాత్రివేళ ఎవరూ ఉండరు. ఇంటి వెనకవేపు అంతా బావురుమంటు పెద్ద అడవి. చెట్లు దట్టంగా నిండి ఉంటాయి. ఆ అడవి ఎంతవరకు ఉందో, ఆ తరువాత ఏముందో రామలక్ష్మికి తెలియదు. ఆమె చీకటి పడితే దొడ్డివేపు తలుపు వేసుకుంటుంది. పగలెప్పుడైనా తెరచి పెట్టుకుంటుంది. దొడ్డి గుమ్మంలో కూర్చుని ఆ అడవిచూస్తూ ఉంటే ఏదో బావురుమంటూ ఉంటుంది'

రామలక్ష్మికి ఒక్కడే కొడుకు. అతను ఎక్కువ చదువుకోలేదు. ఆ ఊళ్ళోనే ఒక దుకాణంలో పద్దులు రాస్తాడు. కొట్టుమీద కూర్చుంటాడు. రాత్రిఅంతా రత్తమ్మయింట్లో పేకాడతాడు. అక్కడే నిద్రపోతాడు. ఆ రత్తమ్మ మంచిది కాదు దానికి అతనితో ఏదో సంపర్కం ఉందని ఆ ఊళ్ళో అందరూ అనుకుంటున్నదే.

అతనికి భార్య పోయి రెండేళ్ళయింది. ఆ భార్య ఎప్పుడూ అతనిదగ్గర ఉండలేదు ఆమె పుట్టిల్లు పొరుగూరు. ఒంట్లో బాగుండకా, ఈ మొగుడూ, కాపురమూ నచ్చక ఆమె ఎప్పుడూ పుట్టింట్లోనే ఉండి. ఆమెకు ఇద్దరు పిల్లలు.



(మారప్ప నంజప్ప) మైసూరు నృత్యబృందంవారి నెమలి కంచరగాడిద నృత్యం

ఫొటో : వేలూరి రాధాకృష్ణ

ఆమెపొయ్యాక రామలక్ష్మి ఆపిల్లలిద్దరిని తెచ్చి తనదగ్గరే ఉంచుకుంది, కొడుకువయస్సు నలభై దాటుతోంది. మనమలిద్దరికి పన్నెండు దాటుతోంది. అయినా ఆమెకు కొడుక్కు మళ్ళి పెళ్ళిచేస్తే బాగుండునని ఉంది. ఇంట్లో తనకు ఎవరైనా తోడుగాఉంటారు. తన తరువాత ఇల్లు చూచుకుంటారు. ఆమాట ఆమె శాస్త్రుల్లుకు చెప్పింది. పిల్ల ఎవరైనా ఫరవాలేదండి బాగుంటేచాలండి. శాస్త్రుల్లు ఇప్పుడు ఈ సంబంధమే కామయ్యకు చెప్పాడు.

కామయ్య రామలక్ష్మి ఇంటికి తీసుకువెళ్ళి తపతిని చూపించాడు. అందంగా, అమాయకంగా ఉన్న తపతి రామలక్ష్మికి నచ్చింది. కామయ్య ఏమీ దాచిపెట్టలేదు. పిల్లకు ఇదిరెండో పెళ్ళని చిన్నప్పుడు బొమ్మల పెండిలా ఒకటి జరిగిందని చెప్పాడు. రామలక్ష్మి ఏమీ దాచిపెట్టలేదు. కొడుకు సంగతి ఉన్నది ఉన్నట్టు చెప్పింది. ఆర్థికంగాకూడా పరిస్థితులు అంత బాగులేవు. కొడుకు తెచ్చేది తక్కువ. అదీ అతని పేకాటకూ, సరదాలకూ సరిపోతుంది. ఎలాగో సంసారం జరుగుతోంది. అంతా విని కామయ్య ఒప్పుకున్నాడు. రెండో పెళ్ళికి ఇంతకన్నా మంచి సంబంధం ఎక్కడ దొరుకుతుంది? రామలక్ష్మి మంచిదిలా కనపడుతోంది తపతిని కడుపులో పెట్టుకుంటుంది. పుట్టిన ఇంట్లో ఏం సుఖపడుతోంది? ఇద్దరు పిల్లలు పుడితే సంసారి అవుతుంది

రామలక్ష్మి ఇంట్లో నేగుట్ట పప్పుడు కాకుండా ఒకపూట శాస్త్రుల్లు పెళ్ళి జరిపి అయిందనిపించాడు.

ఆ వేళ తపతికి నూటనాలుగు డిగ్రీల జర్వం. ఆమె ఒక గంట లేచి పెళ్ళి పీటలమీద కూర్చోటమే కష్టమయింది. రామలక్ష్మి కోడలికి కొత్తచీర కొనలేదు. ఆమెకు డబ్బులేదు. కామయ్య కూతురుతో కొత్తచీరతేనా అన్నాడు. ఆమె వద్దన్నది. పాతచీరతోటే కాస్సేపు ఏం జరుగుతోందోకూడా తెలీకుండా మత్తుగా కూర్చుంది. తరువాత కటిక లంకణంతో మూసినకన్ను తెరువకుండా పడుకుంది. సాయంత్రానికి కాస్త తెరుకుని కన్ను తెరిచింది. కామయ్య కాస సంతృప్తిపడి ఆమెదగర సెలవు తీసుకుని ఆమె చెయ్యి రామలక్ష్మికి అప్పగించి ఇంటిత్రోవ పట్టాడు. ఏదో బాధ్యత తీర్చుకున్నట్లు, బరువు దింపుకునట్లు తృప్తిపడ్డాడు.

రాము : ఒరేయి గోపి లెక్కలు బాగా చేశావు గదా. మరి మార్కులు బొత్తిగా తక్కువ వచ్చిన వేమిటిరా?


గోపి : నేను లెక్కల మాష్టరి గారి అమ్మాయిని చూసి నవ్వానుట అందుకని...

అచ్యుతుని శ్రీరామ్‌ప్రసాదు

# అడవిదాగిన వెన్నెల

ఈ పెళ్ళివల్ల అనంతంలో ఏమీ మార్పు రాలేదు. అతను మామూలుగా ఏదో సత్రానికి వచ్చినట్టుగా భోజనంవేళకు రావడమూ, రాత్రి వెళితే ఏ తెల్లవారు జాముకో వచ్చి నిద్రపోవడమూ యథావిధిగా జరుపుకుంటూన్నాడు. రామలక్ష్మి ఇంటికి రెండే గదులు. మొదటిది కాస్త పెద్దది. అదే భోజనాలకూ, వంటకూ, కూర్చోడానికీ అన్నింటికీ ఆధారం. దానికి రెండు వేపులా తలుపు లున్నాయి ఒకటి ముందర రోడ్డువేపుకు, వెనకది అడవివేపు చెట్లలోకి, ఆ చెట్లదగ్గర కాస్త స్థలం ఇంటి ఆవరణగా ఉపయోగిస్తుంది. గిన్నెలు తోముకోటానికి, బట్టలు ఉతికి ఆరవేసుకోడానికి, ఏవైనా ఎండ పెట్టుకోటానికి. రాత్రి అయితే అక్కడ చీకటి కమ్ముకుంటుంది. పెరటి తలుపు మూతపడుతుంది. ఈ గదికి పక్కన మరొక చిన్న గది దానికి ఇవతలి గదికి ఒక్కటే తలుపు. పైన చిన్నగూడులాంటి కిటికీ, గదినిండా పెట్టెలు, సామాన్లు, మూటలు కుప్పలుగా ఉంటాయి. ఓమూల ఒక చిన్న మడత మంచం, దానితో ఆ గది నిండిపోతుంది. ఎప్పుడైనా ఇంట్లో ఉన్నకాస్సేపు అనంతం అక్కడే నివాసం.

వారంరోజులకు తపతి కోలుకుంది. జ్వరం తగ్గింది. అప్పటినుంచి ఎవరూ చెప్పకుండా ఇంట్లో అన్నిపనులూ తనవేఅనుకుని అందుకుంది. రామలక్ష్మి ఆమెను ఆప్యాయంగా అదుకుంది. పిల్లలు ఆమెదగ్గర అలవాటయ్యారు. అనంతం ఆమెను ఎప్పుడూ ఏవిధంగాను బాధించలేదు. అతను ఇంట్లోఉన్న కాస్సేపు ఆమె మౌనంగా దూరదూరంగా ఉంది. అతను వెళ్ళిపోయాక పిల్లలతో, అత్తగారితో కలసిమెలసి మామూలుగా ఉంది. పుట్టింటికన్నా ఆమెకు ఈ ఇల్లు బాగుందనిపించింది. లతాంగిలా రామలక్ష్మి కసురుకోదు. ఆప్యాయంగా అమ్మా అని పిలుస్తుంది. పెటిన నాలుగుమెతుకులు ప్రేమగా పెడుతుంది. తల్లిలా తనకు తోడుగా ఉంటుంది. తపతి ఇలాంటి ఆప్యాయత ఇదివరకు ఎరగదు. ఆమె లేతహృదయం అమాయకంగా రామలక్ష్మిని పెనవేసుకుంది.



"ఎవరు లేనిచోట – ఎదో వూసులాట" గోరంట్ల మదనమోహనరావు, గుంటూరు

ఒకరోజు రామలక్ష్మి కొడుకును మందలించింది. "బంగారంలాంటిపిల్ల ఇంటికి వచ్చిం తరువాతకూడా నీ తిరుగుళ్లు మానకపోతే ఎలా! ఆ పిల్ల అమాయకురాలు. మనకుఉసురు తగులుతుంది" అని. అనంతం చెవిటి హృదయానికి ఆ మాటలు వినిపించలేదు. అతనిలో కరుడు గట్టిన మొరటుదనం కరగలేదు. రామలక్ష్మి ఉసూరుమన్నది. ఒకరోజు చీకటిలో అనంతం ఇంటికి వచ్చినప్పుడు తపతిని లేపింది. తల దువ్వి ముఖం తుడిచి బొట్టుపెట్టి నవ్వుతో లోపలికి వెళ్ళి పడుకోమంది. తపతి భయం భయంగా లోపలి గదిలోకి వెళ్ళింది. అనంతం హాయిగా మడత మంచంమీద నిద్రపోతున్నాడు. తపతి కాసేపు నిలబడి చూసింది. తరువాత పక్కన ఉన్న మూటలు సర్ది నిద్రపోయింది. ఆ తరువాత అది అలవాటైంది. రామలక్ష్మి లేపడమూ, తపతి లోపలకు వెళ్ళి నిద్రపోతున్న అనంతాన్ని ఒకసారి చూసి ఓమూల నిద్రపోవడమూ. ఒకరోజు ఈ క్రమం మారింది. లోపలకు వెళ్ళిన తపతి మూలనున్న పెట్టె తట్టుకు ముందుకు పడ్డది. చప్పుడైంది. చెయ్యి దోక్కుపోయింది, రక్తం కారింది. అనంతంకు మెళకువ వచ్చింది. అతనికి కోపం వచ్చింది. "కొంపలో నిద్రపోవటానికికూడా గతిలేదు." అతను ఒక్క అరపు అరిచాడు. మాసిన దిండుతీసి నేలను విసిరాడు. తపతి బెదరిపోయింది. మెల్లగా అవతలి గదిలోకి వెళ్ళిపోయింది.

రామలక్ష్మి ఆ అరపు వింది రక్తం కారుతున్న ఆమెచెయ్యి చూచింది. ఏదో ఘాతుకకార్యం చేసినట్లు ఆమె మనస్సు తల్లడిల్లింది. తపతి చెయ్యి తడిగుడ్డతో తుడిచి, సున్నం పూసింది. మళ్ళా ఇంకెప్పుడూ ఆమె తపతిని లేపలేదు. లోపలకు వెళ్ళమన లేదు.

ఒకరోజు గోవిందయ్య రామలక్ష్మి ఇంటికి వచ్చాడు. గోవిందయ్య ఆ ఊరు పెద్ద. అందరికి అప్పు లివ్వగల ధనవంతుడు. ఆరునెలలుగా ఆయన ఊళ్ళో లేడు. తీర్థయాత్రలకు వెళ్ళాడు. ఆయన భార్యకు ఉబ్బసం వ్యాధి. ఆ జబ్బుతో చచ్చిపోతానేమోనని ఆమెకు రోజూ భయం. చచ్చిపొయ్యేముందు కాశీ, రామేశ్వరం అన్నీ చూచిగాని చావకూడదని ఆమె దృఢమైన సంకల్పం. దానితో ఆవిడ తీర్థయాత్రలకు వెళ్ళక తప్పదంది. గోవిందయ్యకు వెళ్ళక తప్పలేదు. సంతానంలేని గోవిందయ్యకు భార్య అంటే విపరీతమైన మమకారం. విపరీతమైన భయం.

ఊరికి తిరిగి వచ్చాడతను. తపతిని గురించి విన్నాడు. ఒకరోజు రామలక్ష్మిని పరామర్శించాలన్న మిషతో తపతిని చూసిపోవాలని వచ్చాడు. వెన్నెల కాంతిలా ఉన్న తపతిని చూడగానే వికారంతో అతని చూపులు వికారంగా మారాయి.


కొందరిలో మనోవికారం అందవికారంగా వెల్లడౌతుంది. ఏమీ ఎరుగని అమాయకులకు కూడా అది భయం కలిగిస్తుంది. గోవిందయ్య రామలక్ష్మితో మాట్లాడుతున్నాడు. కుశల ప్రశ్నలు వేస్తున్నాడు. చనువు వ్యక్తంచేస్తూ పరిహాస మాడుతున్నాడు. కాని అతని చూపులు తపతి మీదనే వున్నాయి. కదలలేదు. తపతికి ఒళ్ళంతా ఏదో పాములు, జెర్రులు పాకినట్లయింది. భయంవేసింది. లేచి పక్కగదిలోకివెళ్ళి మడత మంచంమీద కూర్చుంది. కాస్సేపటికి గోవిందయ్య లేచి వెళ్ళిపోయాడు. పోతూపోతూ గోవిందయ్య రామలక్ష్మితో ఏదోగుట్టుగాచెప్పాడు. అది తపతికి సరిగా వినపడలేదు. ఏదో మళ్ళా వస్తానని చెబుతున్నట్లనిపించింది.

తపతి రామలక్ష్మిదగ్గరకు వెళ్ళింది. ఆమె ముఖం పాలిపోయి ఉంది. గోవిందయ్య అన్న ఆఖరు మాటకు అర్థం ఏమిటో రామలక్ష్మికి స్పష్టంగా తెలుసు. ఆమెలో కోపమూ, ఖేదమూ మేళవించాయి. మనసులో గోవిందయ్యను చీదరించుకుంది. వయస్సు మళ్ళినా తీర్థయాత్రలకు వెళ్ళినా మనిషి మారలేదు. మనుష్యుల ప్రకృతి మారుతుందనుకోవడం భ్రమ. ఏమైనా ఇప్పుడు

(53 వ పేజీ చూడండి)

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన "జెలిక్వీన్" 3 బ్యాండ్ల ఆల్



వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు రు 320 లు విలువగలది. రు 10 లకు నెలసరి వాయిదాలపై పొందండి. వివరములకు

ATLAS Co., A I. W. V-22)
P. O. Box 1329 Delhi-6

కిట్టని చిల్లరదేవుళ్ళు అంటూంటారు. మీకి న్యూస్ తెలీదా?"

"ఇంకా నయం. ముందేచెప్పావు. ఆ విమానమేదో గుద్దేయకుండా జాగ్రత్తగా వెళ్ళు. నేను కిందపడితే మళ్ళీ ఏ నరజన్మో ఎత్తాల్సివస్తుంది."

"నన్నడిగితే నరజన్మే మంచిదమ్మా- ఆకలి వేస్తుంది. ఆకలేస్తే దోసెలు, ఇడ్లీలు, పెసరట్లు ఉప్మా, పకోడీలు తినొచ్చు."

"ఏవి గరుత్మంతా- అవి అంత రుచిగా వుంటాయా?"

"ఇంకా అడుగుతారేం తల్లీ నారదుడికి కోడి మాంసంయిష్టం. అందుకే మాటకిముందు త్రిలోక పంచారం అంటూ టూరుప్రోగ్రాం వేస్తూంటాడు"

"అయితే అయ్యగారు..."

"అయ్యగారికి తందూరి చికెన్‌అంటే చాలా యిష్టం. కృష్ణావతారంలోనూ రామావతారంలోనూ అయ్యగారికి తవరేకదమ్మా జింక మాంసం కుందేలుమాంసం వండి పెట్టింది. పైకి వేదవ్యాసుడుగారూ బమ్మెరపోతన్నగారూ వెన్నా. పాలుత్రాగినట్లు రికార్డులో రాసుకున్నారు."

అందుకే సంభవామి యుగేయుగే అంటూ మాటకిముందు చెప్పుల్లో కాళ్ళెట్టుగున్నట్లు అవతారాలెత్తడానికి తయారవుతూవుంటారు."

"అది దేవరహస్యంకదా తల్లీ - మనుషుల్లా బతకాలని మనం దేవుళ్ళాడుతాంకదా- ఈ మనుషులంతా దేవతలం కావాలని చెడ్డ తాపత్రయం పడతారు. దేవతలది ఎంత దర్జైఫో మనుషులకి అనుభవిస్తే కాని తెలీదు."

"బతే ముందు మంచి హోటలుకి తీసికెళ్ల వినతా సుతా- దోసెలు తినాలనుంది. ఈ గద పట్టినన్ని ఉప్మా. పెసరట్ ఇడ్లీ పొట్లాలు కట్టించి పట్టుకురా - మన ప్రయాణంలో ఉపయోగపడ్తాయి.

"అయ్యో వెర్రితల్లీ- వేవిప్పుడు చెప్పినదంతా విని మళ్ళీ మొదటికొచ్చారు. ఇవి తినాలని కోర్కెవున్న మాత్రంచేత తినడం కుదరదు. ఆకలి అనేది కలగాలి."

"ఆకలి అంటే ఏవిటి?"

"అయ్యో వెర్రితల్లీ! ఆకలి గురించి నీకు నేను ఎలా చెప్పగలను? సముద్రుని కూతురువి సాక్షాత్తూ లక్ష్మీదేవివి. నీకు కాని నీ కటాక్షం కలవారికిగాని ఆకలిని బోధపర్చడం నా తరమా?"

"అయితే నన్నేం చేయమంటావు?"

"నాకో ఆలోచన తట్టింది, తల్లీ మనవిప్పుడు ద్వారకా హోటలుమీదనుంచి ఎగురుతున్నాం."

"అదేనా ద్వారక అయితే ఆలమందలేవీ?"

"ఆ ద్వారక కాదమ్మా యిది ద్వారకా హోటేలు. హోటేలు పురాణాల్లో ఎక్కడా వ్యాసులవారు వూహించనట్టిది. కలియుగ వైకుంఠంలా వుంటుంది.

ఆ సోఫాలు ఆ డన్‌లప్ పరుపులమీద తల్లీ తవరు తొంగుంన్నారంటే ఆసామ్మీద నీళ్ళలో పడుకోడానికి సుతరామూ యిష్టపడరు. స్వామివారు ఆ చలికి జడిసే అప్పుడప్పుడు నారద మునీంద్రులద్వారా సీసాల్తో అమృతం తెప్పించుకుని సేవిస్తూంటారు, ఆనీళ్ళలో పామ్మీద పడుకుండే అయ్యవారికి ఒకఫుల్‌హాండ్‌చొక్కా ఏదీ లేదు. పల్చని పట్టుపీతాంబరంతప్ప మరోటితొడగనివ్వరు. చలిగాలి సముద్రంమీంచి వీస్తూంటే ఆయనకాబట్టి యిన్నియుగాలుగా పేరుగొప్ప కోసం సంసారం ఈడ్చుకొస్తున్నాడు. మరో దేవుడైతే ఎప్పుడోమనుషుల్లో కలిసిపోయుండును."

"అప నీగొడవ. ఏదో ఆలోచన తట్టిందన్నావు."

"నేను రిక్షావాలానైపోతాను. మీరు అందమైన చక్కని చుక్కలా వేషం మార్చేయండి. ఈ సామానతో మీరు హోటల్లో మకాంవేద్దురుగాని అప్పుడు మీ సరదాలన్నీ తీరుతాయి."

"సరే అలాక్కానీ -" అని లక్ష్మీదేవి సంకల్పించగానే- భూమ్మీద ఒక సైకిలురిక్షాలో సామానుతో ఒక చక్కనిచుక్క ద్వారకా హోటలుముందు బండిలోంచి దిగింది. చూసిన వాళ్ళు పిల్ల లక్ష్మీదేవిలావుందమ్మా అంటున్నారు.

(సశేషం)

---

# అడవిదాగిన వెన్నెల

( 10 వ పేజీ తరువాయి)

తాను ఏమీ చెయ్యలేదు. రామలక్ష్మి బ్రతుకంతా గోవిందయ్యమీద ఆధారపడి ఉంది. తనకు భర్త పోయినప్పుడు ఆదుకున్నది గోవిందయ్య. కొడుక్కు చదువు చెప్పించింది గోవిందయ్య. ఉద్యోగమిచ్చింది గోవిందయ్య. పెద్దకోడలుపోయినప్పుడు ఖర్చులు ఆదుకున్నది గోవిందయ్య. ఊరిచివర ఈ ఇల్లు ఇచ్చింది గోవిందయ్య. గోవిందయ్య నీడనతప్ప రామలక్ష్మికి బ్రతుకులేదు, కోపమూ, ద్వేషమూ దిగమింగి అన్నింటికి అణగిపోవలసిందే. అయినా, అమాయకంగా ఉన్న తపతిని చూడగానే ఆమె గుండెలు కొట్టుకున్నాయి, ఎల్లాగైనా ఈ ఆపదలోనుంచి ఆమెను తప్పించాలన్న తపన ఎక్కువైంది.

రాత్రి భోజనాలప్పుడు ఈ ఒక్కరోజైనా ఇంట్లోఉండమని కొడుకును బ్రతిమాలుకుంది. అనంతం అన్నం విసిరికొట్టి లేచిపోయాడు. నోరుమూసుకుని ఉంటె అన్నంఅయినా సరిగా తినిఉండునుగదా అని రామలక్ష్మి బాధపడింది. రాత్రి పొద్దుపొయ్యేకొద్దీ రామలక్ష్మికి భయం ఎక్కువైంది, తపతి అమాయకంగా పడుకుని నిద్రపోతోంది, ఆ పిల్లను చూస్తుంటే రామలక్ష్మి గుండె తరుక్కుపోయింది. ఇప్పుడీ పిల్లనేం చెయ్యను అని అదరిపోయింది! మెల్లగా తపతిని లేపింది. "నీకు చీకట్లో ఉండడానికి భయమా!" అన్నది. నిద్ర కళ్ళతో తపతి "లేదు" అన్నది, రామలక్ష్మి ఊపిరి పీల్చుకుంది. అయితే, గోవిందయ్య వస్తానన్నాడు, అతను వచ్చి వెళ్ళిందాకా దొడ్డివేపున ఉండు. తరువాత పిలుస్తాను" అన్నది భయంగా. తపతికి ఏం అర్థంకాలేదు, గోవిందయ్య పేరు వినగానే ఆమెకు ఎందుకో వాళ్ళ ఊరి కరణం గుర్తుకు వచ్చాడు. చిన్నప్పుడు లతాంగి ఏదో తెమ్మని ఆమెను వాళ్ళ ఇంటికి పంపింది. అప్పుడు వాళ్ళ ఇంట్లో ఎవరూ లేరు. కరణం ఒక్కడే ఉన్నాడు. తపతిని చూడగానే ఆత్రంగా "రా బుజ్జీ రారా" అంటూ అమాంతం కావలించుకున్నాడు. ఆ ముద్దు పిలుపు, ఆ కబళింపు అసలు పసిపిల్లలను లాలించినట్లు లేదు. ఏమిటోనలిపేస్తూన్నాడు. తపతికి అసహ్యంభయం వేశాయి. గట్టిగా అరచి పిలవిల్లాడి ఆ కబంధహస్తాలలోంచి తప్పించుకు వచ్చేటప్పటికి యమయాతన అయింది. పారిపోయి ఇంటికివచ్చి చూసుకుంటె ఒళ్ళంతా రక్కుకుపోయిఉంది. ఆ భయంకరమైన దృశ్యం ఇప్పుడెందుకు జ్ఞాపకం వచ్చిందో తెలియదు. కాని తపతిగుండెల్లో విపరీతమైన వణకు పుట్టింది, ఆమె వెంటనేలేచి పెరట్లోకి వెళ్ళిపోయింది. వెనకవేపు, ముందువేపు తలుపులు వేసుకుని రామలక్ష్మి ఒక్కత్తె తెల్లవార్లు భయంభయంగా కూర్చుంది. దీపం మినుకుమినుకు మంటోంది. పిల్లలిద్దరూ నిద్రపోతున్నారు.

ఆ రాత్రి అనంతం మళ్ళా తిరిగి రాలేదు. ఆ రాత్రి గోవిందయ్యకూడా అన్నప్రకారం రాలేదు. ఆ రాత్రి గోవిందయ్యభార్యకు ఉబ్బసం తెర ఎక్కువైంది, ఆమె అతనిని ఎక్కడికీ పోనివ్వలేదు. కాని ఆ రాత్రి రామలక్ష్మి నిద్రపోలేదు. ఏ క్షణాన గోవిందయ్య వస్తాడోనని హడలిపోతూ, చీకట్లో తపతి ఏం చేస్తోందో అని కుమిలిపోతూ ఏమీ చెయ్యలేక, ఆమెను పిలవలేక మధనపడుతూ కాలం గడిపింది. తెల తెలవారుతుండగా తేరుకుని పెరటి తలుపుదీసి తపతిని పిలిచింది. తపతి పలకలేదు. రామలక్ష్మి హడలిపోయింది. బయటకివచ్చి చుట్టుప్రక్కలంతా చూసింది ఎక్కడాలేదు.

పొద్దెక్కాక ఇంకా కొంతదూరం పోయి చూసింది. చెట్లమధ్య కుప్పగా పడుకుని నిద్రపోతుంది తపతి, రామలక్ష్మి దగ్గరకువెళ్ళి లేపింది. ఆమె లేవలేదు. పలకలేదు, మళ్ళా ఎన్నడూ ఆమె కన్ను తెరచి ఎవరినీ చూడలేదు. రామలక్ష్మి బావురుమంది. తపతికోసం ఆమె ప్రాణం తపించింది. అలవోకగా నిష్క్రమించిన తపతి రామలక్ష్మి మనసులో మిగిలింది.

ఆ రాత్రి చీకట్లో దిక్కుతోచక అడవిలోకి పారిపోయిన తపతిమనసులో ఏమి దాచుకుందో, భయంతో ఆమె గుండె ఆగిపోయింది.

ఆరోజు అర్థరాత్రి రామలక్ష్మి పెరటి తలుపు తెరుచుకుని అడివిలో నిండిన వెన్నెలచూస్తూ కూర్చుంది. ఆ వెన్నెల్లో ఆమెకు తపతి అమాయకంగా నవ్వుతున్నట్లనిపించింది. ●